16

# దేవుని విస్మయమైన "లెక్కించు ఏర్పాటు"

## (4:1-3, 5)

రోమా 4ను చదవడానికి మనం సిద్ధంగా ఉన్నాం, అందులో విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడే పౌలు చర్చ యొక్క ముఖ్య భాగముంది. ప్రారంభంలోని కొన్ని వచనాల మీద ఈ పాఠం కేంద్రీకరింపబడియుంది, అవి దీనికి పరిచయంగా పని చేస్తాయి.

"ఎంచబడెను" ("credited") అనే పదానికి నేను ప్రత్యేక శ్రద్ధ చూపగోరుతున్నాను: "అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను" (3బి వచనం). "ఎంచబడెను" అనేది *logizomai*నుండి తర్జుమా చేయబడింది. *Logizomai*ని (పలు విధములైన రూపాల్లో) పౌలు రోమా 4లో 11 సార్లు ఉపయోగించాడు. ఈ అధ్యాయంలో NASB ప్రతిసారి "credits" లేదా "credited" అని తర్జుమా చేసింది. 8వ వచనంలో మాత్రం "లెక్కలోనికి తీసికొని" అని తర్జుమా చేయబడింది.[1] *Logizomai*కి మూలం *lego* ("నేను చెప్పునది") ఈ పదం *logos* ("వాక్యము")కు సంబంధం కలిగియుంది. పౌలు దినాల్లో దానికి అనేక విధములైన అర్థాలున్నాయి,[2] దాని ప్రాథమిక అర్థం "లెక్కించు, ఎంచు, ... లెక్కపెట్టు."[3]

*Logizomai* అనేది ఎకౌంటెంట్ పదం. రోమా 4లో పౌలు ఉపయోగించిన విధానమది అని ఎక్కువమంది రచయితలు అంగీకరిస్తారు. John R. W. Stott యిలా రాశాడు, "దానికి గణించు లేక లెక్కించు అని అర్థం, ఆర్థికపరమైన లేక వర్తక సంబంధమైన సందర్భంలో ఉపయోగింపబడినప్పుడు, ఏదో యొకదానిని ఖాతాలో జమ చేయడాన్ని అది సూచిస్తుంది."[4] ఈ విధంగా CJB వచనం 3ని తర్జుమా చేస్తుంది: "[అబ్రాహాము] తన నమ్మికను దేవునియందుంచాడు, అది తన *ఖాతాలో* నీతిగా *జమచేయబడింది*" (నొక్కి చెప్పింది నాది). ఈ పాఠాన్ని నేను – "దేవుని విస్మయమైన 'లెక్కించు ఏర్పాటు' " అని పిలుస్తున్నాను. రోమా 4లో, "మహా ఎకౌంటెంట్ లెక్కలు వేసే గదియందు మనమున్నట్టు" E. D. Burton అభిప్రాయపడ్డాడు.[5]

"దేవుని విస్మయమైన 'లెక్కించు ఏర్పాటు' " ఏమిటో నేను నీకు చెప్ప ప్రార్థిస్తున్నాను. నీ క్రైస్తవ జీవితం మీద నూతన దృక్పథాన్ని యిచ్చి వేదనపడుతున్న నీ హృదయానికి సంతోషాన్ని తేగలదు.

## “అబ్రాహాము దేవుని నమ్మెను” (4:1-3)

**గౌరవపదమైన ఉదాహరణ (1వ వచనం)**

అధ్యాయం 4 యిలా ప్రారంభమౌతుంది, “కాబట్టి ... ఏమందుము” 3:21–26నందు విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడే ప్రతిపాదనకు పౌలు పరిచయాన్ని “కాబట్టి ఏమందుము” అనేది సూచిస్తుంది. “కాబట్టి శరీరము[6] విషయమై మన మూలపురుషుడగు[7] అబ్రాహామునకేమి దొరికెనని అందుము?” (4:1). అధ్యాయం 4లోని రిమార్క్స్ విశేషంగా ఎత్తి చెప్పేది యూదులైన పాఠకులకే. అబ్రాహాము తమ భౌతికమైన “తండ్రియని” యూదులు సగౌరవంగా గుర్తించారు (లూకా 3:8; 16:24, 30; యోహాను 8:39, 53, 56; అపొస్తలుల కార్యములు 7:2 చూడు).[8]

మూల భాషలో ఉన్నట్టే తెలుగులో కూడ “శరీరము విషయమై మన మూల పురుషుడగు అబ్రాహాము”[9] NASB మరియు అనేక తర్జుమాలు కూడ దాన్ని అక్కడే పెట్టాయి. ఈ స్థితిలో, అబ్రాహాము యూదా జనాంగానికి “శరీర సంబంధమైన” పితరుడని అది సూచిస్తుంది. ఏదియెలాగున్నా, “శరీర ప్రకారమైన” అనేది “found” అనేదాన్ని మార్చాలని కొందరు నమ్ముతారు (ASV చూడు), అది కాకపోవచ్చు గాని సాధ్యమే. “శరీర కార్యములు చేయడంవలన నీతిమంతుడుగా తీర్చడానికి సంబంధించి అబ్రాహాము ఏమి కనుగొన్నాడు?” అని పౌలు అడిగినట్టు అది చేస్తుంది [అంటే, యోగ్యతా క్రియలు].

విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడే తన చర్చలో అబ్రాహామును పరిచయం చేయడంలో పౌలుకు పలు కారణాలు ఉండవచ్చు. మొదటి స్థలంలో, ఉపాధ్యాయుడు ఒక సూత్రాన్ని వివరించిన తరువాత, ఆ సూత్రానికి సంబంధించి స్థిరమైన ఉదాహరణ యివ్వడం ఉద్దేశమైయుంటుంది. ఉదాహరణలు సత్యాన్ని ప్రకాశింపజేసే కిటికీలని పిలువబడ్డాయి.

అబ్రాహామునే ఉదాహరణగా ఎందుకు ఉపయోగించాలి? పాత నిబంధన కథా నాయకులలో ఎంత మందినైనా పౌలు ఉపయోగింపవచ్చు (హెబ్రీయులకు 11 చూడు). అబ్రాహామే ఎందుకు? “తండ్రియైన అబ్రాహాము” పట్ల ప్రత్యేకమైన అప్యాయత యూదులకుంది. బహుగా గౌరవింపబడే తమ పితరుడే విశ్వాసంవలన నీతిమంతుడుగా తీర్చబడినట్టు రుజువు చేయబడగలిగితే, యూదుల మధ్య తన కేసును స్థాపించడానికి అది ఎంత దూరమైనా పోతుంది.

మరొక హేతువుకొరకు పౌలు అబ్రాహామును కోరుకొనియుండవచ్చు. క్రియలవలన రక్షింపబడడానికి చాలిన మంచి ఉదాహరణను చూపుడని యూదులకు పిలుపు యివ్వబడి ఉన్నట్టయితే, అబ్రాహాము వారి మొదటి చాయస్ (ఏరి తీసికొనడం) అయ్యుండవచ్చు.

> యూదా మతంలో అబ్రాహాము యొక్క ప్రాధాన్యతను మితిమించి అంచనా వేయడం కష్టం. విగ్రహారాధకులైన జనుల మధ్య అద్వితీయ సత్యదేవుని ఆరాధించిన కథానాయకుడు – అతడు. దేవుని ఆజ్ఞలు జారీ చేయకముందే అతడు విధేయుడై యుండినట్టు నమ్మబడ్డాడు. ఇస్సాకు యాకోబులతోపాటు, దేవునికి విరోధంగా పాపం చేయని ఒకడుగా అతడు భావించబడ్డాడు.[10]

గనుక, అతని క్రియలకు మారుగా, తన విశ్వాసంవలననే అబ్రాహాము నీతిమంతుడుగా తీర్చబడినట్టు అతడు యూదులను ఒప్పించగలిగినట్టయితే, "క్రియలవలన నీతిమంతులుగా తీర్చబడతారనే" వారి "బలీయమైన" వాదనలలో ఒకదాని సత్తువను అపొస్తలుడు తీసివేసియుంటాడు.

**సంబంధముగలదాని గమనించుట (2వ వచనం)**

అబ్రాహాము జీవితాన్ని పరీక్షించ పౌలు సిద్ధంగా ఉన్నాడు. "అబ్రాహాము క్రియల మూలముగా నీతిమంతుడని తీర్చబడినయెడల అతనికి అతిశయకారణము కలుగును" (4:2ఎ). విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడే సిద్ధాంతం "అతిశయాన్ని కొట్టివేస్తుందని" పౌలు యిప్పుడే చెప్పాడు (3:27 చూడు). తన క్రియలను గూర్చి ఎవడైనా అతిశయించే హక్కు కలిగియుంటే, అతడు అబ్రాహామే అయ్యుండాలి అనే తన తోటి యూదులతో అతడు ఏకీభవించియుండేవాడే. అబ్రాహాము బహు విశేషమైన వ్యక్తి. "నా స్నేహితుడని" దేవుడు సూచించిన వ్యక్తి అతడు మాత్రమే (యెషయా 41:8; 2 దినవృత్తాంతములు 20:7; యాకోబు 2:23). అబ్రాహాము తన క్రియలవలన నీతిమంతుడుగా తీర్చబడి యుండినట్టయితే, అతనికి అతిశయ కారణం ఉండియుండేదే. ఈ విషయం చెప్పినతోడనే, "అది దేవుని యెదుట కలుగదు" అని పౌలు అన్నాడు (రోమా 4:2బి).

"కాని అది దేవుని యెదుట కాదు" అనే దాని అర్థం దగ్గర రచయితలు పెనుగులాడారు. అసలు మూల వాక్యంలో "దేవుని [*Theou*] తో [*pros*] కాదు [*ou*]" అని ఉంది.[11] తారతమ్యం ఉద్దేశింపబడియుండవచ్చు: జనులకు సంబంధించినంతమట్టుకు, అబ్రాహాముకు అతిశయ కారణం ఉంది; కాని దేవునికి సంబంధించినంతమట్టుకు, గప్పాలు కొట్టడానికి ఏమియు లేదు.[12] NLT యిలా అంది, "దేవుని దృష్టిలో అబ్రాహాము అతిశయించడానికి ఏ ఆధారమూ లేదు."

మనం ఎంత మంచివారమైనప్పటికిని, మనమందరం గ్రహించవలసిందేమంటే, మనం ఎంత మంచి కార్యములు జరిగించినా, దేవుని మనకు రుణస్థునిగా చేయలేం. అబ్రాహాము పరిపూర్ణుడైయున్నా (అతడు కాడనుకో), "దేవుని దృష్టినుండి (చూస్తే)" అతనికి అతిశయ కారణం ఏమియు లేదు. లూకా 17:10ని గుర్తుచేసికో: "మీకు ఆజ్ఞాపింపబడినవన్నియు చేసిన తరువాత, 'మేము నిష్ప్రయోజనమైన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుడనెను.' "

**ప్రధానమైన సూత్రం (3వ వచనం)**

అబ్రాహాము "నీతిమంతుడుగా తీర్చబడిన" వ్యక్తి అనే విషయాన్ని ఏ ఒక్కడు సందేహించలేదు. ప్రశ్న ఏమంటే, దేని ఆధారం మీద అతడు నీతిమంతుడుగా తీర్చబడ్డాడు? "నిన్ను రక్షించడానికి అది చాలు" అని దేవుడు అబ్రాహాము క్రియలవైపు చూచి అనకపోయినట్టయితే, తండ్రియైన అబ్రాహామును దేవుడు ఏ ఆధారం మీద నీతిమంతుడుగా తీర్చాడు? బాగుగా ఎరిగిన లేఖన భాగాన్ని పౌలు కోట్ చేశాడు: "లేఖనమేమి చెప్పుచున్నది[13]? 'అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా

ఎంచబడెను' " (4:3). ఆ కొటేషన్ ఆదికాండము 15:6నుండి తీయబడింది. రోమా 4లో పౌలు పలుమార్లు ఈ వచనాన్ని రెఫర్ చేశాడు (3, 9, 22, 23 వచనాలు). ఆదికాండము 15:6 యొక్క వ్యాఖ్యానముగా ఈ అధ్యాయాన్ని తలంచవచ్చు.

పౌలు పాఠకులకు ఆదికాండము 15 పూర్వ గాథ బాగా తెలుసు. ఆ కథను మనం రివ్యూ చేద్దాం. హారానులో, అబ్రాహాము 75 ఏండ్లవాడైనప్పుడు (ఆదికాండము 12:4), "నేను నిన్ను గొప్ప జనముగా చేతునని" దేవుడతనికి మాట యిచ్చాడు (12:2ఎ). అతడు కనాను దేశమునకు చేరుకున్నప్పుడు, "నీ సంతతివారికి ఈ దేశమునిత్తునని" దేవుడు సెలవిచ్చాడు (12:7ఎ). అబ్రాహాము, శారాలకు కనీసం ఒక బిడ్డయైన కలుగుతాడని ఆ వాగ్దానాలు ముందుగా ఊహించాయి. ఏదియెలాగున్నా, సంవత్సరాలు గతించిపోయాయి, అబ్రాహాము శారాలు సంతానం లేకయే ఉండిపోయారు. "వారు యింకా ఏమీ కుర్రవాళ్లు కాబోవడం లేదు" అన్నట్టుంది. దేవుని వాగ్దానాలు ఎలా నెరవేర్చబడతాయో అబ్రాహాము ఆశ్చర్యపోతున్నాడు (15:2, 3లను చూడు).[14]

అబ్రాహాము 85 ఏండ్ల ప్రాయముగలవాడైనప్పుడు (ఆదికాండము 16:16 చూడు), దేవుడు దానికి మించిన అభయమిచ్చాడు. ఒక రాత్రివేళ దేవుడు అబ్రాహామును నక్షత్రాల క్రింద నడకకు తోడుకొనిపోయాడు. "–నీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని" అబ్రాహాముతో అన్నాడు (15:5ఎ), "నీ సంతానము అలాగవునని" ఆయన అబ్రాహామునకు హామీ యిచ్చాడు (ఆదికాండము 15:5బి). మానవ దృష్టితో ఆలోచిస్తే, నెరవేర్చడానికి అసాధ్యమైన వాగ్దానంగా కన్పిస్తుంది. ఆలాటి కీలక సమయంలో, అబ్రాహాము, "దేవుని నమ్మెను; [ఆయన] అది అతనికి నీతిగా ఎంచెను" (15:6).

ఆదికాండము 15:6ను గూర్చి రెండు వాస్తవాలను మనం అర్థం చేసికోవలసి ఉంటుంది. మొదటిది, అబ్రాహాము యెహోవాను నమ్మింది యిది తొలిసారి కాదు. సంవత్సరాలకు ముందుగా, కల్దీయుల ఊరిలో దేవుడు అబ్రాహాముకు ప్రత్యక్షుడయ్యాడు[15] (అపొస్తలుల కార్యములు 7:2; ఆదికాండము 15:7; నెహెమ్యా 9:7). "నీవు నీ దేశమును నీ స్వజనమును విడిచి బయలుదేరి, నేను నీకు చూపింపబోవు దేశమునకు రమ్మని" అతనితో చెప్పెను (అపొస్తలుల కార్యములు 7:3). హారానులో, దేవుడు అతనికి మరల ప్రత్యక్షమై, ముందు చెప్పిన ఆదేశాలనే మరల అన్నాడు (ఆదికాండము 12:1; 4 వచనం చూడు). హెబ్రీ పత్రిక యొక్క రచయిత యిలా అన్నాడు, "అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్లెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలువెళ్లెను" (హెబ్రీయులకు 11:8). "విశ్వాసమునుబట్టి అతడును [అబ్రాహాము] గుడారములలో నివసించుచు, అన్యుల దేశములో ఉన్నట్టుగా వాగ్దత్తదేశములో పరవాసియై" ఉండినట్టు అదే రచయిత తెలిపాడు (9ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). అబ్రాహాము జీవితమంతా దేవునియందలి అతని విశ్వాసం మీదనే ఆధారపడింది. రోమా 1వ అధ్యాయంలోని పౌలు మాటలను అప్పు తెచ్చుకొంటే, పితరుని జీవితం "మొదటనుండి చివరివరకు విశ్వాసమువలననే" నిలిచిపోయింది (17 వచనం; NIV). ఈ విధంగా, ఆదికాండము

15:6 అబ్రాహాము విశ్వాసం యొక్క ఆరంభాన్ని సూచించేది కాదు.

రెండవది, ఆదికాండము 15:6 అబ్రాహాము యొక్క *ఆరంభపు* జస్టిఫికేషన్ (నీతిమంతుడుగా తీర్చబడడం) – అంటే, (కొందరంటున్నట్టు) తాను "రక్షింపబడిన" సమయం అని మనం తీర్మానించకూడదు. ఆయన అబ్రాహామును తన బిడ్డగా భావించక పోయినట్టయితే దేవుడు అతనికి అన్ని అద్భుతమైన వాగ్దానాలు అనుగ్రహించేవాడే కాదు. అబ్రాహాము మెల్కీసెదెకును కలిసికొన్నప్పుడు, ఆ (షాలేము) రాజు, "ఆకాశమునకును భూమికిని సృష్టికర్తయు సర్వోన్నతుడైన దేవునివలన అబ్రాము ఆశీర్వదింపబడును గాక … . అని దీవించాడు" (14:19; NIV). ఇది సంభవించిన స్వల్ప కాలంలోనే దేవుడు స్వయంగా అబ్రాహాముతో యిలా చెప్పాడు, "అబ్రామా, భయపడకుము నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగును" (ఆదికాండము 15:1). ఆదికాండము 15:6కు ముందే అబ్రాహాము నీతిమంతుడుగా తీర్చబడియుంటాడనడానికి ఏ సందేహమూ లేదు.

ఈ సంగతులు నిజమైనందున, అబ్రాహాము నీతిమంతుడుగా విశ్వాసంవలన తీర్చబడిన సంగతిని రుజువు చేయడానికి పౌలు ఆదికాండము 15:6ని ఎందుకు ఉపయోగించాడు? అందుకు నాలుగు కారణాలు యిక్కడ యివ్వబడ్డాయి:

(1) ఆదికాండము 15:6కు ముందు అబ్రాహాము విశ్వాసాన్ని గూర్చి తరువాత వచ్చిన దైవ ప్రేరేపితులైన రచయితలు పలికినా, అబ్రాహాము నమ్మినట్టు బైబిల్లో మొదటిగా చెప్పబడిన స్థలమిదే. (వాస్తవంగా, "నమ్ము," "నమ్మిక," "విశ్వాసము" అని ఎవని గూర్చియైనా బైబిలు ఉపయోగించిన మొదటిసారి యిదే.[16])

(2) ఈ సందర్భానికి ముందు అబ్రాహాము నీతిమంతుడు/నీతిమంతునిగా తీర్చబడినవాడైనా, తనను సూచిస్తూ "నీతి" అనే పదాన్ని ఆదికాండం వాడడం యిదే తొలిసారి.

(3) అబ్రాహాము తన విశ్వాసం మీద నీతిమంతుడుగా తీర్చబడిన సంగతి ప్రత్యేకించి చెప్పిన వచనం యిదే.

(4) కాలక్రమాన్ని బట్టి ఆలోచించితే, అబ్రాహాము సున్నతి పొందడానికి రమారమి 14 సంవత్సరాలకు ముందు ఈ ప్రతిపాదన చేయబడింది (ఆదికాండము 16:1, 16; 17:1, 9, 24లను చూడు) మరియు మోషే ధర్మశాస్త్రం యివ్వడానికి వందలకొలది సంవత్సరాలకు ముందే అది జరిగింది (గలతీయులకు 3:16, 17లను చూడు).

ఆదికాండము 15:6 ఒక ప్రత్యేకమైన సందర్భాన్ని గూర్చి చెప్పబడిందైనా, అబ్రాహాము *జీవితపు యావత్తు సంగ్రహముగా* దైవ ప్రేరేపితులగు రచయితలు దాన్ని చూచారు. ఆదికాండం 12లో అబ్రాహాముకు యివ్వబడిన వాగ్దానంతో ఈ వచనాన్ని పౌలు గలతీయులకు 3:6–9లో జతచేసి కట్టాడు. రోమా 4వ అధ్యాయం తరువాతి భాగంలో,

నక్షత్రములతో కూడిన రాత్రిలో అబ్రాహాము దేవునితో నడిచిన 14 సంవత్సరాల తరువాత కుమారుని గూర్చిన వాగ్దానంతో పౌలు ఆదికాండము 15:6ను జతచేశాడు (రోమా 4:18–22). యాకోబు 2:21–24లో, అబ్రాహాము తన కుమారుని బలియర్పించడంతో యాకోబు 15:6ను లింకు చేశాడు.

రోమా 4లో ఆదికాండము 15:6ను పౌలు ఉపయోగింప కోరుకొనడానికి కీలకమైన కారణం పేర్కొనబడిన నాల్గు కారణాలలో నాల్గవది. తన విశ్వాసపు ఆధారంమీదనే అబ్రాహాము నీతిమంతుడని తీర్చబడినట్టు ఆ వచనం ప్రత్యేకించి చెప్పుతుంది – అతని *క్రియలను అది ఏ మాత్రమును ప్రస్తావించలేదు.* యూదా మతోపదేశకులలో కొందరు *అబ్రాహాము తన క్రియలవలన నీతిమంతుడుగా తీర్చబడ్డాడనే* తమ ఉపదేశానికి సరిపోయే విధంగా ఆదికాండము 15:6ను మల్చ ప్రయత్నించారు. "అబ్రాహాము దేవునికి నమ్మకస్థుడైయుండెను, అది అతనికి నీతిగా ఎంచబడెను" అని ఆ వచనం చెప్పినట్టు వారు మార్చివేశారు – కాని ఆ వచనం చెప్పిన సంగతి అది కాదు. "అతడు (అబ్రాహాము) (దేవుని) యెహోవాను *నమ్మెను;* ఆయన అది అతనికి నీతిగా ఎంచెను" అని అది చెప్పుతుంది.

అబ్రాహామును దేవుడు ఎందుకు కోరుకున్నాడంటే, ఆ కాలంలో జీవించినవారిలో అతడు అతి శ్రేష్ఠుడని యూదులు వక్కాణించారు – నేను దాన్ని వ్యతిరేకించను. విగ్రహారాధన యొక్క అంధకారంలో జోగిపోయి ఉండగా అద్వితీయ సత్యదేవుని వెలుగులో అబ్రాహాము నడిచాడని వారు గుర్తించారు – అది నిజమే. అలా చేయడం మానవ రీజనింగుకు వ్యతిరేకమైనప్పుడు సహితం దేవునికి లోబడడంలో అబ్రాహామును మాదిరిగా వారు ఎత్తిపట్టారు. దీని అంతటిలో, వారు సరియే. మానవ మంచితనం మీద అబ్రాహాము నీతిమంతుడుగా తీర్చబడినట్టు వారు చెప్పినప్పుడు వారు తప్పు. అది నిజం కాదని పౌలు ప్రకటించాడు. "అబ్రాహాము దేవుని *నమ్మెను,* అది అతనికి నీతిగా ఎంచబడెను" (నొక్కి చెప్పింది నాది).

## "అది అతని లెక్కలో చేర్చబడింది" (4:3, 5)

### అద్భుతమైన సత్యం ప్రకటించబడింది

అబ్రాహాము కొరకును – మన కొరకును "దేవుని లెక్కించు ఏర్పాటు" నొద్దకు అది మనలను తెస్తుంది. నేడు, నేనుండే చోట, అత్యధికంగా లెక్కించే విధానం కంప్యూటర్ల మీద జరుగుతుంది. కాని, నేను బాలుడనైయుండగా, లెడ్జర్స్ అని పిలువబడే "పుస్తకాల్లో" ఎకౌంటింగ్ జరిగే ఈ లెడ్జర్స్‌నే (బిజినెస్ ఓనర్స్) వ్యాపారపు సొంతగాళ్లు పుస్తకాలుగా సూచించేవారు. ఈ "పుస్తకాల్లోనికి" సమాచారాన్ని ఎక్కించడం "బుక్ కీపింగ్" అని పిలిచేవారు. డబ్బు వచ్చేదాన్ని "జమగాను," పోయేదాన్ని "ఖర్చు" క్రిందను దాఖలు చేసేవారు. ఇలా (బుక్స్ మెయిన్‌టెయిన్) జమా ఖర్చులు వ్రాయువాని బాధ్యతలలో ఒకటి ఏమంటే రెండు పొద్దులలో ఉండే మొత్తాలు ("సమానంగా ఉండేలా") చూడడం.

Abilene Christian College (now University) రోమా పత్రిక క్లాసులో J. D.

Thomas వద్ద నేను చదువుకున్నట్టు ముందుగా ప్రస్తావించాను.[17] రోమా 4వ అధ్యాయాన్ని సోదరులు Thomas గారు చర్చిస్తుండగా, ఆయన చాక్‌బోర్డువైపు తిరిగాడు. సమకోణ చతురస్రాన్ని ఆయన గీచి దానిపై "దేవుని (లెడ్జర్) జమా ఖర్చు లెక్కలు" అని రాశాడు. అప్పుడు "జమ" అనేది కుడివైపు "ఖర్చు" అనేది ఎడమవైపు గుర్తించాడు. "ఖర్చువైపు" "పాపము" అనే పదాన్ని వ్రాశాడు. అప్పుడు అబ్రాహాము జీవితంలో పాపాన్ని గూర్చి మాట్లాడుతూ, "X" గుర్తులు వేసికొంటూపోయాడు.

అబ్రాహాము ఎంతటి మంచివాడైనా, అతడు పాపం చేశాడు. అనేకమంది యూదులు అబ్రాహాము పాపాలను అలక్ష్యం చేస్తారు (లేక మన్నిస్తారు). కాని ఆయన జీవితాన్ని పైపైన చదివినా అపరిపూర్ణతలు కన్పిస్తాయి. ఉదాహరణకు, భీతి కారణంగా, శారాకు సంబంధించి అబ్రాహాము రెండు మార్లు "(లోపించిన) అబద్ధమాడాడు" (ఆదికాండము 12:10–20; 20:1–18). హాగరును శారా శ్రమపెట్టడానికి అబ్రాహాము సమ్మతించి నందుకు అబ్రాహాము తప్పు చేసినట్టు అనేకులు తలంచుతారు (16:6–14). అబ్రాహాము యొక్క విశ్వాసం సహితం పరిపూర్ణతకంటె తక్కువైనదని తరువాత పాఠంలో చూడబోతాం. అంటే, అబ్రాహాము మానవమాత్రుడై సమస్త మానవులవలెనే పెనుగులాడాడు.

ఈ సమయానికి, సహోదరులు Thomas గారు "ఖర్చు" వైపు పాపాలను "కూడాడు" ("Xలు") – అబ్రాహాము జమా ఖర్చుల పుస్తకంలో తరువాత అతడు "జమల" వైపు తిరిగాడు. "అబ్రాహాము మంచి పనులను కూడ చేశాడు." "దేవుడు వాటిని కూడ ఎరిగి ఉన్నాడని" అతడన్నాడు. దానిలో కూడ అతడు కొన్ని "Xలను" ఉంచాడు. ఏదియెలాగున్నా, అబ్రాహాము జీవితంలోని ఎన్ని మంచి కార్యాలైనా తాను చేసిన పాపాలతో "సరితూగవు." "పరిస్థితి దారుణంగానే కన్పిస్తుంది" అని అతడన్నాడు.

తరువాత సహోదరులు Thomas గారు *logizomai* అనే పదం యొక్క అర్థాన్ని మాకు గుర్తుచేశాడు. బోర్డుమీద (FAITH) "విశ్వాసము" అనే మాట రాసి, "జమ" వైపు "దేవుడు 'విశ్వాసము' అనేదాన్ని చేర్చి, దానిని ఆయన నీతిగా ఎంచాడు, అంటే, అబ్రాహాము ఏమైయుండాలో అదంతా అయ్యున్నట్టు లెక్కించబడింది." జమ ఖర్చుల పుస్తకంలో "జమ వైపు" "Xలు" "పుస్తకాలు సమమయ్యేవరకు" చేర్చాడు.

| దేవుని జమ ఖర్చుల పుస్తకం | | | |
|---|---|---|---|
| ఖర్చు | | జమ | |
| పాపము | X X | విశ్వాసము | X X |
| | X X | | X X |
| | X X | | X X |
| X X X X X X X X X X | | X X X X X X X X X X | |

తన పటంలో ఉన్న లోపాల కొరకు సోదరులు Thomas గారు క్షమాపణ చెప్పారు; ఏ ఉదాహరణయు పరిపూర్ణమైనదిగా ఉండదు. "కాని దేవుడు అబ్రాహాము యొక్క పరిపూర్ణమైన విధేయతను చూడలేదు (దానినతడు ఎలాగో కలిగియుండలేదనుకో) అయితే అతని విశ్వాసాన్ని ఆయన చూచాడని నేను నొక్కి చెప్పగోరుతున్నానని అతడన్నాడు. ఆయన అబ్రాహాము విశ్వాసాన్ని చూచినప్పుడు, 'అది అతనికి నీతిగా ఎంచబడింది' (ASV). అతని విశ్వాసాన్ని ఆయన నీతిగా ఎంచాడు." అతడు కొంతసేపు ఆగి, "ఆయన నిన్ను నన్ను అదే ఆధారం మీద రక్షిస్తాడు" అని అన్నాడు.

వారు ఈ సత్యాన్ని మొదటిసారిగా విన్నప్పుడు, ఉపశమనపు నిట్టూర్పును విడిచినట్టు జనులు చెప్పగా నేను విన్నాను. వారు కేవలం దేవుని న్యాయాన్ని మాత్రమే ఎరిగినవారై "పరలోకానికి వెళ్లడానికి చాలినంత చేయడం లేదనే" భయముతో వారు ఉండియుంటారు. అలాటి దృక్పథాన్ని సహోదరులు Thomas గారి క్లాసులో ఉన్నట్టు నాకు జ్ఞాపకం లేదు. ప్రభువును ఆనందింపజేయడానికి "చాలినంత చేయాలని" నేను కలతచెందినట్టు నాకు గుర్తులేదు. "పరిపూర్ణతా తత్వం యొక్క శాపం" అని కొందరు పిలిచేదానితో బాధింపబడే వానివలె, నేనేమైయుండాలో అదంతా నేను అయ్యుండలేదని నేనెరుగుదును. కాకపోయినా, నా తలిదండ్రులు మరియు యితరులు ప్రేమయైయున్న దేవుని నాకు ఉపదేశించారు. (నేను రోమా పత్రిక మీద క్లాసు నేర్చుకొంటున్నప్పుడు, అనేక సంగతులు నాకు తెలియవు సరిగదా, యువకుడనే పూర్ణమైన ఉత్సాహము గలవాడనై ప్రభువుకొరకు గొప్ప కార్యాలు చేయాలనే సిద్ధపాటును కూడ నేను కలిగియున్నానని ఒప్పుకోవాలి. నేనెందుకు ఆందోళన పడాలి?)

సోదరుడు దయాగ్రాం గీచినప్పుడు, క్రొత్త విషయం నేర్చుకుంటున్నాననియు, లోతులలోనికి వెళ్లుతున్నాననే ఉల్లాసంతో, ఎక్కువ అభిలాషను కనుపరచినట్టు నాకు గుర్తుంది. కొంతమట్టుకు నేను అనుమానించేవాడిగా కూడ ఉండవచ్చు. ఆ సమాచారాన్ని నేను వాక్యాన్ని గూర్చి గతంలో నేర్చుకున్నదానితో పోల్చి చూడనారంభించాను (అపొస్తలుల కార్యములు 17:11). క్రమంగా, రోమా 4లోని పౌలు యొక్క ఉపదేశం యింకిపోయింది. ఆ తరువాత సంవత్సరాలలో, ఈ గొప్ప అధ్యాయం కొరకైన నా అభిమానం వృద్ధిచెందుతునే ఉంది.

నేను పట్టభద్రుడనై పూర్తి సమయం ప్రసంగించ సాగినప్పుడు, నా సహోదర సహోదరీల కనేకులకు రోమా 4లోని సత్యాలు ఎంతో అవసరమైనట్టు త్వరలోనే నాకు తేటపడింది. "పరలోకానికి వెళ్లడానికి చాలినంత చేశావని నీవు ఎలా ఎరుగుతావ్?" అని ఒక సభ్యుడు అడగడం అసాధారణమేమీ కాదు. ఆ ప్రశ్నకు సాధారణమైన జవాబు, "నీవు రక్షింపబడ్డావా" అనేదానికి "నేను అలా అనుకొంటున్నా" అనేది అనిశ్చయమైనది. "... మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" అనే సాహసమైన యోహాను "ప్రతిపాదనతో" కొంతమంది బైబిలు క్లాసు ఉపదేశకులు పెనుగులాడుతున్నారు (1 యోహాను 5:13; నొక్కి చెప్పింది నాది). "ఇకమీదట నా కొరకు నీతికిరీటముంచబడి యున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును ... అనుగ్రహించును" అని పౌలు అంత ధైర్యంగా చెప్పగలిగాడు అని వారు ఆశ్చర్యాన్ని

వ్యక్తపరచారు (2 తిమోతి 4:8ఎ).

పౌలు ఉపదేశం వ్యక్తిగతంగా ఎంత ప్రాముఖ్యమయ్యిందో ఎరుగుటలో వృద్ధిచెందాను కూడా. నా దేవుని యెదుట నా చర్య ఎంత లోపభూయిష్టమయ్యిందో ఉండేకొద్దీ అధికంగా గ్రాహ్యమయ్యింది. పైగా, సమయం గడిచేకొద్దీ బలానికి అయిపోని మూలమని నేనొకప్పుడు తలంచింది మెల్లగా అంతర్ధానమయ్యింది. అపరిపూర్ణమైన, చాలని – ఎల్లప్పుడు – లోపముతో కూడిన పనులను గాక నా విశ్వాసం వంక దేవుడు చూస్తున్నాడనే వాస్తవాన్ని అనుదినము నేను ఎక్కువగా అభినందిస్తున్నాను. దేవునికి స్తోత్రము!

**తీవ్రమైన ప్రశ్న ఆలోచించబడింది**

అంటే, క్రియలు అవసరం లేదని దీని అర్థమా? ఆదికాండము 15:6ను పౌలు కోట్ చేసినప్పుడు, అబ్రాహాము క్రియలు అప్రాముఖ్యమైనవని పౌలు ఉపదేశింప నుద్దేశించాడా? ఎన్నటికి కాదు. ఆదికాండము 15:6ను అబ్రాహాము జీవిత సంగ్రహంగా క్రొత్త నిబంధన లేఖకులు తలంచినట్టు ఇంతకు ముందుగా నేనన్నాను. వారు ఉపయోగించిన ఉదాహరణలను చూడు. గలతీయులకు 3:6–9లో పౌలు ఆదికాండము 12లోని దేవుని మాటలను ఈ వచనంతో ముడివేశాడు. అక్కడ కనానుకు వెళ్లుమని దేవుడు అబ్రాహామును మరల పిలిచాడు. ఆ పిలుపుకు సంబంధించి, హెబ్రీ పత్రిక రచయిత యిలా అన్నాడు, "అబ్రాహాము పిలువబడినప్పుడు, విశ్వాసమునుబట్టి ఆ పిలుపు నకు *లోబడి*, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్లెను" (హెబ్రీయులకు 11:8ఎ; నొక్కి చెప్పింది నాది). అబ్రాహాము *లోబడకపోతే* ఏమయ్యేది? అతడు నమ్మలేదని దానికి అర్థమైయుండును గదా?

రోమా పత్రికలో పౌలు ప్రధానంగా ఆ వచనం యొక్క అసలైన సందర్భం మనస్సులో ఉంచుకున్నాడు (4:10 చూడు). 14 సంవత్సరాల తరువాత కుమారుని యొక్క ప్రత్యేకమైన వాగ్దానాన్ని కూడ అతడు అందులో చేర్చాడు (4:19 చూడు). అబ్రాహాముకు కుమారుడు నిశ్చయంగా వాగ్దానం చేయబడ్డాడు – అయితే ఎట్టకేలకు ఇస్సాకు జన్మించినప్పుడు, అది కన్య గర్భపు జన్మ కాదు. శారాతో వైవాహిక సంబంధాలు కలిగియుండ అబ్రాహాము నిరాకరించితే ఏమి జరిగేది – "వాగ్దానం నెరవేర్చబడడానికి" కేవలం అతడు నమ్మిక యుంచాడనుకో? పని చేయుట (పని లేకుండుట) అనేది నమ్మికను కాదు అపనమ్మికనే ప్రదర్శించేది.

యాకోబు ఉపయోగించిన ఉదాహరణ, సంవత్సరాల తరువాత అబ్రాహాము కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించమని కోరినప్పటికి సంబంధించినది.[18] యాకోబు యిలా వ్రాశాడు,

> మన పితరుడైన అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠముమీద అర్పించినప్పుడు అతడు క్రియలవలన నీతిమంతుడని తీర్పు పొందలేదా? విశ్వాసము అతని క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగజేసెననియు, క్రియలమూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించుచున్నావు గదా? కాబట్టి, "అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను" (యాకోబు 2:21–23ఎ).

ఆ సంఘటనకు సంబంధించి, హెబ్రీ పత్రిక రచయిత యిలా వ్రాశాడు,

> అబ్రాహాము శోధింపబడి విశ్వాసమునుబట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. ఎవడు ఆ వాగ్దానములు సంతోషముతో అంగీకరించెనో, "ఇస్సాకువలననైనది నీ సంతానమన బడును" అని యెవనితో చెప్పబడెనో, ఆ అబ్రాహాము, మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై, తన యేకకుమారుని అర్పించి, ఉపమాన రూపముగా అతనిని మృతులలోనుండి మరల పొందెను (హెబ్రీయులకు 11:17-19).

తన కుమారుని అర్పించుమని దేవుడు అబ్రాహామునకు ఆజ్ఞాపించినప్పుడు, అతడు నిరాకరించి ఉండినట్టయితే ఏమైయుండేది? "మృతులను సహితము లేపుటకు సమర్థుడైన" దేవునియందు సంపూర్ణమైన విధేయతను కనుపరచుటకు బదులు ఆలాటి తీర్మానం విశ్వాస లేమిని వ్యక్తపరచునదైయుండదా?

ఆదికాండము 26లో ఇస్సాకుతో దేవుని మాటలయందు అబ్రాహాము క్రియల ప్రాముఖ్యత కనబడుతుంది:

> "... నేను నీకు తోడైయుండి నిన్ను ఆశీర్వదించెదను; ఏలయనగా నీకును నీ సంతానమునకును ఈ దేశములన్నియు ఇచ్చి, నీ తండ్రియైన అబ్రాహాముతో నేను చేసిన ప్రమాణము నెరవేర్చి, ఆకాశ నక్షత్రములవలె నీ సంతానమును విస్తరింపచేసి ఈ దేశములన్నియు నీ సంతానమునకు ఇచ్చెదను. నీ సంతానమువలన సమస్త భూలోకములోని సమస్త జనులు ఆశీర్వదింపబడుదురు. *ఏలయనగా అబ్రాహాము* నా మాట విని నేను విధించిన దాని నా ఆజ్ఞలను నా కట్టడలను నా నియమములను గైకొనెనని చెప్పెను" (3-5 వచనాలు; నొక్కి చెప్పింది నాది).

అవును, అబ్రాహాము క్రియలు ప్రాముఖ్యమైనవి. అబ్రాహాము జీవించిన కాలాన్ని అతడు దేవుని సేవించిన పరిస్థితులను ఒకడు ఆలోచించినప్పుడు, యెహోవా ఆజ్ఞలకు అతని హృదయపూర్వకమైన విధేయత ఆశ్చర్యంగాను, దిగ్భ్రమ కలిగించేదిగా ఉంటుంది. ఏదియేలాగున్నా, రెండు కీలకమైన వాస్తవాలనుండి దృష్టిని తొలగనీయ్యకు: (1) అబ్రాహాము క్రియలను గూర్చి మనం మాట్లాడుతుండగా, మనం "యోగ్యతా క్రియలను" గూర్చి మాట్లాడడం లేదు కాని "విశ్వాసమునకు విధేయతను" గూర్చి మాట్లాడుతున్నాం. (2) అబ్రాహాము క్రియలు విశేషమైనవైనా, అవి పరిపూర్ణమైనవి కావు. "విశ్వాసం ద్వారా కృపచేతనే" అతడు రక్షింపబడవలసినవాడైయున్నాడు (ఎఫెసీయులకు 2:8 చూడు). అందువలన, "అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా ఎంచబడెను" (రోమా 4:3; నొక్కి చెప్పింది నాది).

### అద్భుతమైన సత్యాలు వ్యక్తిగతంగా చేయబడ్డాయి

విశ్వాసపు ఆధారం మీద అబ్రాహాము రక్షింపబడడం మాత్రమే గాక, నీవు, నేను అదే ఆధారం మీద రక్షింపబడతామని రాబోయే పాఠాలలో చూస్తాం. "విస్మయమైన దేవుని 'లెక్కించు ఏర్పాటువలన' " మనం మేలు పొందుతాం (4:5 చూడు). పౌలు యిలా వ్రాశాడు, "అది అతనికి ఎంచబడెనని అతని నిమిత్తము మాత్రమే కాదుగాని

మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని మన నిమిత్తముకూడ వ్రాయబడెను" (4:23, 24). ఈ సత్యాన్ని మనం గ్రహించినప్పుడు, అది మన జీవితాలమీద ప్రధాన ప్రాబల్యాన్ని కలిగిస్తుంది.

(1) *అది మన నిరీక్షణను నింపవలసియుంది.* సమర్పించుకోని, హృదయపూర్వకం గాని క్రైస్తవులు ప్రభువుకొరకు "చాలినంత చేయ" యోచింపరు. దానికి భిన్నంగా, మనస్సాక్షిగల ప్రతి క్రైస్తవుడు తన అయోగ్యతను, తాను ఏమైయుండాలో దానికి అతడు ఎంత లోపించాడో గ్రహించుతాడు. దేవుడు విధేయతను కోరినప్పుడు, ఆయన పరిపూర్ణ విధేయతను కోరడని గ్రహించడం ఆశ్చర్యం కాదా? మన అతి శ్రేష్ఠమైనదాన్ని జరిగించాలని ఆయన ఎదురుచూస్తాడు. కాని ఆయన మహా గొప్ప అక్కర ఏమంటే, మన విధేయతకు వెనుకనున్న స్వభావం: మన విశ్వాసం. "దేవుడు మనకు అనుగ్రహించే ప్రేమను పరిపూర్ణ నమ్మికతో స్వీకరించాలని" నేర్చుకోవలసినప్పుడు, "దేవుని ప్రేమను సంపాదించుకొనడానికి" కొందరు "ఓడిపోతున్న యుద్ధాన్ని" చేస్తారు అని William Barclay వ్రాశాడు.[19]

(2) *ప్రేమతో అది మనలను నింపవలసియుంది.* మనలను అంతగా ప్రేమించిన ఆయనను మనం ఎలా ప్రేమించకుండ ఉండగలం (1 యోహాను 4:19)? "విశ్వాసంవలన మనం నీతిమంతులముగా తీర్చబడిన" సంగతి మనకు అర్థమైనప్పుడు, దేవుడు మనపట్ల జరిగించిన దానిపట్ల "విస్మయమనే భావనతో మనం ముంచివేయబడినవారమై ... అది మన ఆరాధనలో ఒలకబోయబడుతుంది."[20] ఆరాధన అనేది యిక ఏ మాత్రము బాధ్యతగా ఉండక, ఎంజాయ్ చేయవలసిన భాగ్యమైయుంటుంది. "ఆశ్చర్యకరమైన కృప" పాటల వంటి వాటికి నూతన భావం కలుగుతుంది!

(3) *అది మనలను చర్యకు కదిలిస్తుంది.* "విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడడాన్ని" మనం ఉపదేశించినట్టయితే, పని చేయనవసరం లేదు, లోబడనవసరం లేదని కొందరు అక్కర చూపుతారు. తరువాత పాఠంలో మనం చూడబోతున్నట్టు, "విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడే" సిద్ధాంతం – సరిగా అర్థం చేసికొన్నప్పుడు – ఎక్కువ ప్రయాసగా పరిణమిస్తుంది గాని తక్కువ కాదు. క్రీస్తు తన సమస్తాన్ని నాకిచ్చారు; నా సమస్తాన్ని ఆయనకు ఎందుకు సమర్పించను?

## ముగింపు

దేవుని "లెక్కించు ఏర్పాటు" ఆశ్చర్యంగా ఉండలేదా? నీవు అలాగే తలంచుతావని నేను నిరీక్షిస్తున్నా. రాబోయే పాఠాలలో దీన్ని మనం చర్చించబోతున్నాం.

నేను సహోదరులు Thomas గారి క్లాసులో కూర్చున్నప్పుడు అనేక సంవత్సరాల క్రితం నాకు ఎంత క్రొత్తగా ఉండిందో, రోమా 4లోని పౌలు ఉపదేశం నీకు ఆలాగే క్రొత్తగా ఉండే అవకాశముంది. వెంటనే దాన్ని సంపూర్ణంగా గ్రహించకపోతే ఆందోళన చెందకు. ఈ వరుసలోని తొలి పాఠంలో రోమా పత్రిక క్రీ.శ. 57 లేక 58 ప్రాంతంలో వ్రాయబడినట్టు చెప్పాను. సంఘ స్థాపన అనంతరం మూడు దశాబ్దాలకు దగ్గరగా చెప్పబడింది. రోమీయులకు పౌలు వ్రాసిన ఈ పత్రిక ఎన్నడూ చదువకుండ చనిపోయిన క్రైస్తవులనందరిని తలంచు. రోమా పత్రిక అర్థం చేసికోకుండా పరలోకం వెళ్లతామా

లేదా అనేది నా అక్కర కాదు. నేను నీతో పంచుకునే సత్యాలు నిన్ను ప్రోత్సహించి దేవునికి నమ్మకంగా నిలపడానికే.

ఇద్దరు మనుష్యులు విమానంలో మహా సముద్రాన్ని దాటుతున్నారని ఊహించు. ఒక మనుష్యుడు స్థిమితముగాను – ధైర్యముగాను విమానంలో ఉన్నాడు – మరొకడు మార్గమంతటిలో భయపడుతున్నాడు. ఇద్దరు మనుష్యులు తమ గమ్యాన్ని క్షేమంగా చేరుకున్నారు. మొదటి మనుష్యుడైతే తన ప్రయాణమంతటిని ఎంజాయ్ చేశాడు, రెండవ వానికి అది బాధాకరంగా కొనసాగింది. రోమా పత్రికను అర్థం చేసికొనడం "పరలోకానికి వెళ్లే" నీకు బలాన్ని చేకూర్చడం మాత్రమే గాక, ఆ ప్రయాణాన్ని ఎంజాయ్ చేయడానికి నీకు సహాయపడుతుంది!

ముగిస్తుండగా, నీవు అంతకు ముందు అలా చేయనట్టయితే, ప్రభువుకు ప్రేమతో లోబడుమని నిన్ను ప్రోత్సహిస్తున్నాను. నీవు విశ్వాసంవలన నీతిమంతుడవుగా తీర్చబడతావు, కాని రక్షించే విశ్వాసము లోబడే విశ్వాసమైయుంటుంది. నీవు నిజంగా యేసునందు మరియు ఆయన నీకు ఏమి చేశారో దానియందు నమ్మికయుంచినట్టయితే, విధేయత ద్వారా నీ విశ్వాసాన్ని వ్యక్తపరచవలసియుంటుంది – నేడే.

---

సూచనలు

[1]4:3–8లోని పదాన్ని తర్జుమా చేయడానికి KJV మూడు పదాలను ఉపయోగిస్తుంది: "ఎంచు," "లెక్కించు," "ఆరోపించు" అనేవి. [2]*Logizomai* అనేదాన్ని గతంలో రోమా పత్రికలో ఎదుర్కొన్నాం. అది 2:26లో "regarded" అనియు, 3:28లో "maintain" అనియు తర్జుమా చేయబడింది. [3]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 249. [4]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 125. [5]E. D. Burton, *Galatians: International Critical Commentary* (Edinburgh: T. & T. Clark, 1921), 447. [6]"మాంసము" (శరీరము) (*sarx*) అనే పదాన్ని తరువాత చదువుదాం. ఈ వచనంలో *sarx* అనేది "శరీరమునుబట్టి" ఎక్కడ నిలుపబడిందో దాన్ని బట్టి భావం ఆధారపడి ఉంటుంది. [7]"పితరుడు" అనేది *propator* అనే పదంనుండి తర్జుమా చేయబడింది. *pro* ("ముందు") + *pater* ("తండ్రి"). [8]అధ్యాయం 4లో "విశ్వాసులకు తండ్రి" అని పౌలు అబ్రాహామును పిలిచాడు (11 వచనం). యూదులుగాని, అన్యజనులుగాని – శరీర సంబంధమైన యూదులతో అబ్రాహాము యొక్క సంబంధాన్ని పౌలు నొక్కి చెప్పాడు. [9]*The Interlinear Greek-English New Testament: The Nestle Greek Text with a New Literal English Translation by Alfred Marshall* (London: Samuel Bagster & Sons, 1958), 612. [10]Adapted from James R. Edwards, *Romans,* New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1992), 112. A sampling of Jewish quotations on this matter appears in Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mch.: Zondervan Publishing House, 2000), 147.

[11]*The Interlinear Greek-English New Testament,* 612. [12]అబ్రాహాము డంబాలు కొట్టినట్టయితే, తన్నుతానే మహిమపరచుకునేవాడు గాని దేవుని కాదు అనే సాధ్యమైన భావం ఈ ప్రయోగానికుంది. [13]ఆదికాండం 1,500 సంవత్సరాలకు ముందు వ్రాయబడింది, అయితే అది సజీవమైన గ్రంథంగా పౌలు భావించాడు (హెబ్రీయులకు 4:12 చూడు). తన కాలము నాటి ప్రజలను గూర్చి అది యింకను మాట్లాడుతుంది. అక్కడ వాడబడిన వర్తమాన కాలాన్ని గమనించు. [14]"అబ్రాహాము అడుగుజాడలను వెంటాడుట" అనేదానిలో అబ్రాహాము విశ్వాసాన్ని గూర్చిన చర్చను చూడు. [15]అబ్రాహాము పయనించిన దేశపు పటాన్ని చూడు. [16]ఆదికాండము 15:6కు ముందు యితరులకు విశ్వాసముంది

(హెబ్రీయులకు 11:4, 5, 7లను చూడు), అయితే ఆదికాండంలో ఆ పదమక్కడ తొలిసారిగా కన్పించింది. [17]ఈ భాగము నా జ్ఞాపకాలనుండి, J. D. Thomas 1955 క్లాసు సమృద్ధియైన నోట్సునుండి వచ్చింది. [18]ఈ కథ శ్రోతలకు తెలియనట్టుంటే, ఆదికాండం 22:1–14 మరల రివ్యూ చేయి. అబ్రాహాము "ఇస్సాకును అర్పించినట్టు" హెబ్రీ పుస్తకం చెప్పుతుంది (హెబ్రీయులకు 11:17) వాస్తవంగా అతడు ఆ పని చేయకపోయినను – అలా చేయడానికి అబ్రాహాముకు పరిపూర్ణ విధేయత లేదు (ఆదికాండము 22:10 చూడు). [19]William Barclay, *The Letter to the Romans*, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 64. [20]Moo, 150.